Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 246 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :246 | బుధవారం 3 సెప్టెంబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774







# 50 కిలోమీటర్లకు ఒక పోర్టు

- ప్రతీ పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తాం
- లాజిస్టిక్స్, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీలను త్వరలో ఏర్పాటు
- ఎయిర్ కార్గో ఫోరం ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్ ఆవిష్కరణ
- విశాఖ, అమరావతి, తిరుపతి నుంచి ఎయిర్ కార్గో రవాణాకు అనుకూలంగా మారుస్తాం
- విశాఖలో నిర్వహించిన ఈస్ట్ కోస్ట్ మారీటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విశాఖపట్నంలోని నోవాటెల్‌లో ఏర్పాటు చేసిన ఈస్ట్ కోస్ట్ మారీటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర %-% 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించారు. దక్షిణాదిలో ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారుతుంది. భవిష్యత్తులో రోడ్లు, రైలు, సముద్రం, ఎయిర్ లాజిస్టిక్స్ పెరుగుతాయి. రోడ్ల అనుసంధానం జరిగినట్లు నదులను కూడా కలపాలి. ఇవాళ ఇళ్లపైనే విద్యుదుత్పత్తి చేసుకుంటున్నాం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెరిగేలా - మిగతా3లో



## నాణ్యమైన విద్య కోసం నేనేమి చేయాలో చెప్పండి!


- విద్యార్థులను కోరిన విద్యా శాఖ మంత్రి లోకేశ్
- ఫ్యాకల్టీ పెంచాలని కోరిన విద్యార్థులు
- రూ. 12 కోట్లతో నిర్మించిన డిగ్రీ కళాశాల భవనాలను ప్రారంభించిన మంత్రి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కమలాపురం**

నాణ్యమైన విద్య కోసం నేనేమి చేయాలో చెప్పాలని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యార్థులను కోరారు. అందుకు ప్రతిస్పందనగా ఫ్యాకల్టీ పెంచాలని మంత్రిని విద్యార్థులు - మిగతా3లో

# అమరావతిలో స్పోర్ట్స్ సిటీ.. హెల్త్ సిటీ

- అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ నోటిఫికేషన్ కు ఆమోదం
- కన్వెన్షన్ సెంటర్లకు భూమి ఇచ్చేందుకు అంగీకారం
- 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశంలో సీఎం చంద్రబాబు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నేతత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. ఏడు అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, - మిగతా3లో



## మనల్ని ఎవరూ ఆపలేరు.. వృద్ధిరేటుపై ప్రధాని మోదీ

- ఆర్థికస్వార్థం వల్ల ఎన్ని సవాళ్లు ఎదురైనా భారత్ 7.8 శాతం వృద్ధిరేటు సాధించింది
- ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోంది

# కష్టాలు వింటూ.. భరోసానిస్తూ..



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, వైఎస్సార్ జిల్లా**

పులివెందులలోని భాకరాపురం క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి.. రెండో రోజు కార్యకర్తలు, ప్రజలు, నేతలు, అభిమానులతో మమేకమయ్యారు. వారి బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ నేనున్నాను అంటూ భరోసానిస్తూ ధైర్యాన్ని కల్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలు తెలుసుకుని, వారి సమస్యలు ఓపిగ్గా విని, వారికి భరోసా కల్పించారు.

**ఆపన్నులకు అండగా..** వివిధ సమస్యలతో బాధపడుతున్న పలువురు వైఎస్ జగన్ వద్ద వారి సమస్యలు విన్నవించుకున్నారు. వారి సమస్యలను ఆలకించిన ఆయన వారికి అండగా ఉంటానని ధైర్యాన్నిచ్చారు. స్వయంగా పరిష్కరించగల వాటికి తక్షణమే స్పందించారు. వారి సమస్య పరిష్కారానికి ఏమి చెయ్యాలో పక్కనే ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి సూచించారు.



## రాష్ట్రంలో ఐదేళ్లపాటు రైతులను ఇబ్బందిపెట్టింది ఎవరు?

- ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించాం



## రెండు కత్తుల సావాసం!

- భారత్, చైనాలను దగ్గర చేస్తున్న అమెరికా వ్యవహారశైలి
- ఆర్థిక వ్యవస్థల పటిష్ఠతకు దోహదపడే అవకాశం
- జనాభా పరంగా అతి పెద్ద దేశాల కలయిక సానుకూలమే

# ఆడుదాం ఆంధ్రలో 40 కోట్లు లూటీ

**తిరుపతి :**మాజీ మంత్రి రోజా( అరెస్టు తప్పదా? వారం రోజుల్లో ఆమె అరెస్టు ఉంటుందా? కూటమి నేతలు చెబుతున్న మాటల్లో నిజం ఎంత? ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఇదే చర్చ నడుస్తోంది. శాప్ చైర్మన్ గా ఉన్న రవి నాయుడు అనే నేత రోజా అరెస్టు ఉంటుందని ప్రకటన చేశారు. వారం రోజుల్లో ఆమె అరెస్టు తప్పదని ఆయన చేసిన ప్రకటన ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. వైసిపి హయాంలో జరిగిన 'ఆడుదాం ఆంధ్రా' పోటీల్లో భారీ అవినీతి జరిగిందన్నది కూటమి ప్రభుత్వం అనుమానం. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దీనిపై విజిలెన్స్ విచారణ కూడా చేపట్టింది. అన్ని జిల్లాల నుంచి వివరాలు సేకరించింది. అయితే పోటీల నిర్వహణ, క్రీడాకారుల నజరానాలు, క్రీడా పరికరాలకు కొనుగోళ్లలో భారీ అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలింది. దీనికి బాధ్యులను చేస్తూ మాజీమంత్రి ఆర్కే రోజాతో పాటు అప్పటి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగించే ప్రయత్నంలో ఉంది కూటమి. తప్పకుండా మాజీ మంత్రి రోజా అరెస్టు ఉంటుందని ఎప్పటినుంచో ప్రచారం ఉంది. అయితే ఇప్పుడు ఆ సమయం ఆసన్నం అయినట్లు తెలుస్తోంది. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విచారణ



పూర్తయింది. 40 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు విజిలెన్స్ ఎంక్వైరీలో తేలినట్లు సమాచారం.అయితే మహిళా నేతగా ఉన్న రోజా అరెస్టు విషయంలో కూటమి ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే వైసిపి హయాంలో చాలా దూకుడుగా ఉండేవారు రోజా. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేవారు. ఈ క్రమంలోనే ఆమెపై ఒక రకమైన నెగిటివ్ ప్రభావం కూడా ఉంది. ఆమె తీరుపై ప్రజల్లోనే భిన్నాభిప్రాయం ఉంది. అందుకే ఆమె అరెస్టు విషయంలో ఎటువంటి ఇబ్బందులు వచ్చే అవకాశం లేదని.. ప్రజల్లో నెగిటివ్ అనేది ఉండదని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే రోజా అరెస్టు జరిగితే వైసిపి దానిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధపడుతోంది. కానీ కూటమి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రాలో ప్రతి జిల్లాలో జరిగిన అవినీతిని పక్కా ఆధారాలతో బయట పెట్టేందుకు అన్ని రకాల సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.వాస్తవానికి తన విషయంలో అరెస్టు ఉండదని రోజా భావించారు. మహిళా నేతగా తనవరకు వస్తే కూటమి ప్రభుత్వంపై నెగిటివ్ వస్తుందని అంచనా వేసుకున్నారు. కానీ ఆడుదాం ఆంధ్రాలో రోజా అవినీతిని కళ్లకు కట్టినట్లు ఆధారాలతో చూపించి.. అరెస్టు చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అయితే విజిలెన్స్ నివేదికను ఆధారంగా చేసుకుని ఏసీబీ కేసు నమోదు చేసి అరెస్టు చేస్తారా? లేకుంటే సిఐడి ద్వారా అరెస్టుకు చర్యలు తీసుకుంటారా? అనేది తెలియాల్సి ఉంది. రోజాను అరెస్టు చేయాలంటే ముందుగా గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే ఆమె మాజీ మంత్రి కాబట్టి. అయితే రోజా విషయంలో కొద్ది రోజులపాటు ప్రభుత్వం ఆలోచన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# జనవరి నుంచి క్వాంటమ్ సేవలు

**అమరావతి:** ఏపీలో తొలి క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30 అద్దె చొప్పున ఐబీఎంకు కేటాయిస్తూ ప్రభుత్వ ఐటీ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం.. ప్రభుత్వ సంస్థగా దీనిని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు కోసం సీఆర్డీఏ ఇప్పటికే 50 ఎకరాల స్థలం కూడా కేటాయించింది. ప్రభుత్వ సంస్థగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ంఖిఅఅ) ఏర్పాటు కానుంది. తాజాగా ఏక్యూసీసీలో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చదరపు అడుగుకు రూ.30లు అద్దె చెల్లించేలా ఏపీ ప్రభుత్వం రాయితీపై ఐబీఎం సంస్థకు భూములు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనికి బదులుగా ఐబీఎం సంస్థ 4 ఏళ్ల పాటు ఏడాదికి 365 గంటల ఫ్రీ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వానికి కేటాయించనుంది.ఈ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వ సంస్థలు, విద్యాపరమైన అంశాలకు కేటాయిస్తారు. ఈ మేరకు ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్.. తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు అమరావతి క్వాంటం వ్యాలీ లో 2000 చదరపు అడుగుల్లో.. 133 క్యూబిట్, 5కె గేట్స్ క్యాంటం కంప్యూటర్‌ను ఐబీఎం సంస్థ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. మరోవైపు అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌లో వివిధ శాఖల అధికారులను బోర్డు డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. అమరావతిని టెక్నాలజీ హబ్‌గా మార్చా?లనే ఉద్దేశంతో



అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు.రూ.4,000 కోట్లతో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. 2026 జనవరి నాటికి క్వాంటం వ్యాలీ కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. దీని ద్వారా 15 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. జాతీయ క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ప్రభుత్వానికి సహకారం అందించనున్నాయి. ఎల్‌అండ్‌టీ సంస్థ మౌలిక సదుపాయాలు కల్పిస్తే.. హైబ్రిడ్ కంప్యూటింగ్ సొల్యూషన్లు, క్యాంటం కంప్యూటింగ్ సేవలను టీసీఎస్ అందిస్తుంది. ఐబీఎం సంస్థ దేశంలోనే అత్యంత వేగవంతమైన క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుచేస్తుంది.

# 7న గ్రహణం... ఆలయాల మూసివేత

**తిరుమల :** ఈ నెలలో రెండవ చివరి చంద్ర గ్రహణం ఏర్పడనుంది. ఈ గ్రహణం భారత దేశంలో కనిపించనున్న సంగతి తెలిసిందే. దీంతో గ్రహణ సూతక కాలం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం ఒక కీలక ప్రకటన చేసింది. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సెప్టెంబర్ 7, 2025న చంద్రగ్రహణం కారణంగా మూసివేయబడుతుందని టీటీడీ ప్రకటించింది. ఆలయ పరిపాలన ప్రకారం సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 3:30 గంటలకు శ్రీవారి ఆలయం మూసివేయనున్నారు. చంద్ర గ్రహణం వీడి ఆలయాన్ని సంప్రదాయం ప్రకారం శుద్ధి కర్మలను చేసిన తర్వాత సెప్టెంబర్ 8, 2025న తెల్లవారుజామున 3:00 గంటలకు తిరిగి తెరవనున్నట్లు ప్రకటించారు.హిందూ సంప్రదాయాల ప్రకారం సూర్య, చంద్ర గ్రహణాల సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు మూసివేస్తారు. ఎందుకంటే గ్రహణ సమయం పూజలు నిర్వహించడానికి అశుభకరమైనదిగా భావిస్తారు. భారతదేశంలోని పవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రంలో ఒకటైన తిరుమల తిరుపతి ఆలయం ఈ ఆచారాన్ని ఖచ్చితంగా పాటిస్తుంది. ఈ కాలంలో ఆలయంలో శ్రీవారి దర్శనం, అన్ని రకాల సేవలు నిలిపివేయబడతాయి. చంద్రగ్రహణం ముగిసిన తర్వాత? ఆలయ పూజారులు పుణ్యహవచనం (శుభ్రపరిచే ఆచారాలు), ఇతర వేద ఆచారాలను నిర్వహించి భక్తుల కోసం ఆలయాన్ని తిరిగి తెరుస్తారు. గ్రహణం తర్వాత శుద్ధి కర్మలు పూర్తయిన వెంటనే ఆలయంలో అన్ని సాధారణ సేవలు, దర్శనాలు తిరిగి ప్రారంభమవుతాయి.తిరుమల ఆలయం మూసి వేయనున్న నేపథ్యంలో ఈ సమయంలో శ్రీవారి దర్శనం కోసం ఏర్పాటు చేసుకున్న వేలాది మంది భక్తులపై ప్రభావం చూపుతుందని



భావిస్తున్నారు. సవరించిన సమయాలకు అనుగుణంగా యాత్రికులు తమ దర్శనాలను తిరిగి షెడ్యూల్ చేసుకోవాలని, అందుకోసం అధికారిక వెబ్ ని సందర్శించి ఆలయ దర్శన సమయం గురించి సమాచారం తెలుసుకోవాలని అధికారులు కోరారు. సెప్టెంబర్ 8 తెల్లవారుజామున భారీ సంఖ్యలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్న టీటీడీ సిబ్బంది అందుకు అనుగుణంగా ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు సిద్ధం అవుతుందని ఆలయ అధికారులు చెప్పారు,
తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం ప్రపంచంలోనే అత్యధికంగా భక్తులు సందర్శించే పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ఉంది. ప్రతి నెలా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. గ్రహణ సమయంలో తాత్కాలికంగా ఆలయం మూసివేయడం వలన అసౌకర్యం కలిగినప్పటికీ ఆలయ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడటానికి ఈ చర్యలు చాలా కీలకమని అధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ 7 వ తేదీ 2025 చంద్రగ్రహణం భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో కనిపిస్తుంది. దేశవ్యాప్తంగా అనేక ఇతర దేవాలయాలు కూడా గ్రహణ సమయంలో ఆలయాలను మూసివేస్తారు.

## నాణ్యమైన విద్య కోసం నేనేమి చేయాలో చెప్పండి!

-మొదటిపేజీ తరువాయి

కోరారు. కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రులో రూ.12కోట్ల రూసా నిధులతో నిర్మించిన ఆధునాతన ఆదర్శ డిగ్రీ కళాశాల భవనాలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు. పిఎం ఉష పథకంలో భాగంగా నిర్మించిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ను కూడా మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి లోకేష్ బిఎ ఎకనమిక్స్ ద్వితీయ సంవత్సరం తరగతి గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... భావిభారత పౌరులను తయారు చేయడంలో విద్యాశాఖ కీలకమైనది, కష్టమైనది అయినా భావిభారత పౌరులను తయారుచేసే విద్యాశాఖను కోరి తీసుకున్నా. విద్యాపరంగా నాణ్యత పెంచడానికి మంత్రిగా నేను ఏంచేయాలో చెప్పాల్సిందిగా సూచనలు అడిగారు. విద్యార్థులు స్పందిస్తూ ఫ్యాకల్టీ పెంచాలని కోరారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కళాశాల సమీపంలో బస్టాప్ ఏర్పాటు చేయాలని, కాంపౌండ్ వాల్ నిర్మించాలని విద్యార్థులు విజ్ఞప్తిచేశారు. కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు సౌకర్యం తమకు చాలా ఉపయోగకరంగా ఉందని విద్యార్థినులు మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ చార్జి మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, యోగి వేమన యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ అల్లం శ్రీనివాసరావు, విద్య, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో స్పోర్ట్స్ సిటీ.. హెల్త్ సిటీ

-మొదటిపేజీ తరువాయి

స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది. అయితే ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ కూడా అమరావతిలో ఏర్పాటు కానుందని.. దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ కు సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలు కానున్నాయి. దీంట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మాణమే కాకుండా... ఏడేళ్ల పాటు రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి నగరం మొత్తంగా ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని చంద్రబాబు సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులతో కార్యాకలాపాలు పెరిగాయని అధికారులు చెప్పగా... ఈ మేరకు అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్, ఆన్ డ్యూటీ విధానంలో నియమించుకునేందుకు సీఎం అనుమతిచ్చారు. రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం కొన్ని ప్రముఖ హెూటళ్లు ముందుకు వచ్చాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాజధాని పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రముఖ హెూటళ్లకు భూములు కేటాయించామని.. వాటికి అనుబంధంగా కొందరు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారని... అయితే అందుకు భూములు ఇవ్వాలని ప్రతిపాదించాయని చెప్పారు. నిర్మాణాలు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా ఉండాలని సూచిస్తూ... ముందుకొచ్చిన సంస్థలకు కన్వెన్షన్ సెంటర్ల నిమిత్తం భూములు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా ఏమైనా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఆ ప్రక్రియ చేపట్టనున్నట్టు అధికారులు సీఎం దష్టికి తెచ్చారు. రైతులతో మాట్లాడి... వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ప్రక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. కష్ణా నదిలోని ద్వీపాలను అభివద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, మున్సిపల్, సీఆర్డీఏ, ఏడీసీ సహా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## 50 కిలోమీటర్లకు ఒక పోర్టు

-మొదటిపేజీ తరువాయి

అనేక చర్యలు చేపట్టాం. ఏఐ, క్వాంటమ్ వ్యాలీ పరిధి రోజు రోజుకూ పెరుగుతోంది. డ్రోన్లు, రోబోటిక్స్, ఐవోటీ, సెన్సార్స్‌ను వాడుకుంటున్నాం. ప్రతిరంగంలోనూ స్పష్టమైన సమాచారం ఉంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించాం. వన్ ఫ్యామిలీ.. వన్ ఆంట్రపెన్యూర్.. అనేది నా లక్ష్యం. నీటి భద్రత విషయంలో అనేక సమస్యలు ఉన్నాయి. దేశంలో నదుల అనుసంధానం చేపట్టాలని ఎప్పటినుంచో కోరుతున్నా. గంగా నుంచి కావేరీ వరకు నదులను అనుసంధానం చేయాలి. ఏపీకి 1,053 కి.మీ తీరప్రాంతం ఉంది. ఇది మనకు పెద్ద ఆస్తి. ప్రస్తుతం బల్క్ రూపంలోనే 90శాతం కార్గో రవాణా చేస్తున్నాం. ఎయిర్ కార్గో ద్వారా వేగంగా సరకులు పంపిణీ చేయవచ్చు. రైలు కనెక్టవిటీలో ఏపీ చాలా అనుకూలంగా ఉంది. లాజిస్టిక్స్ విషయంలో ఈస్ట్‌కోస్ట్‌లో మనదే అగ్రస్థానం కావాలి. ఇప్పటికే మనకు 6 పోర్టులున్నాయి.. మరికొన్ని పోర్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. 2046 నాటికి పోర్టులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి 50 కి.మీ దూరానికి ఒక పోర్టు ఉండేలా చూస్తాం. ఫార్మా, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీదే అగ్రస్థానం. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలోనూ మంచి వద్ధి సాధిస్తున్నాం. మన పోర్టుల అభివద్ధికి సహజసిద్ధ వనరులు ఉన్నాయి. షిప్‌బిల్డింగ్ విషయంలో మనదేశం చాలా వెనుకబడి ఉంది" అని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్‌కార్గో వసతులు అభివద్ధి చేయాలని ఈ సందర్భంగా లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ సమ్మిట్‌లోనే ఎయిర్‌కార్గో ఫోరమ్ ఇండియా లోగోను సీఎం ఆవిష్కరించారు. దాదాపు 20 కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు. భవిష్యత్తులో లాజిస్టిక్స్ రంగానికే అవకాశాలు. అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలకు లాజిస్టిక్స్ అనేది అత్యంత ప్రధానమైన అంశం. రోడ్డు, రైలు, జల వాయు మార్గాలు, అంతర్గత జల రవాణాలను అనుసంధానించాల్సి ఉంది. లాజిస్టిక్స్ పార్కులు, డ్రై పోర్టులు కూడా రావాల్సి ఉంది. క్వాంటం వ్యాలీని అమరావతిలో నిర్మిస్తున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశాం. పోర్టు ఆపరేషన్లు, వ్యవసాయం, వైద్యారోగ్యం ఇలా వేర్వేరు అంశాల కోసం డ్రోన్లను వినియోగించేలా కార్యాచరణ చేపట్టాం. గంగా%-% కావేరి నదులను అనుసంధానిస్తే నీటి భద్రత సాధిస్తాం. ఏపీలో 1500 కిలోమీటర్లకు పైగా అంతర్గత జల రవాణా మార్గాలు కూడా ఉన్నాయి. కాకినాడ%-% చెన్నై మధ్య ఉన్న బకింగ్ హామ్ కెనాల్ రవాణా వ్యవస్థను పునరుద్ధరిస్తాం. సముద్ర రవాణా పరంగా ఏపీ రెండో స్థానంలో ఉంది... వీటికి అనుసంధానంగా మూడు పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయి. తెలంగాణా కూడా డ్రైపోర్టును ఏర్పాటు చేసి మచిలీపట్నం ద్వారా కార్గో రవాణా చేయాలనుకుంటోందని సీఎం గుర్తు చేశారు.

## రాష్ట్రంలో ఐదేళ్లపాటు రైతులను ఇబ్బదిపెట్టింది ఎవరు?

అమరావతి

రైతుల పట్ల కొందరు మొసలి కన్నీరు కారుస్తున్నారు.. రాష్ట్రంలో ఐదేళ్లపాటు రైతులను అనేక ఇబ్బందులు పెట్టింది ఎవరని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. వ్యవసాయశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం సచివాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించామని గుర్తు చేశారు. "మిర్చి రైతులకు సమస్య వస్తే వెంటనే కేంద్రమంత్రితో సీఎం మాట్లాడారు. ఆహార పంటలు నష్టపోయినప్పుడు ప్రభుత్వాలు ఆదుకోవడం మామూలే. వాణిజ్య పంటల రైతులను కూడా ఆదుకున్న ప్రభుత్వం మాదే. పచ్చి అబద్ధాలు మాట్లాడే ప్రతిపక్ష పార్టీ ఈ రాష్ట్రంలో ఉన్నందు.. వాస్తవాలు మీడియానే ప్రజలకు తెలియజేయాలి" అని అచ్చెన్నాయుడు అన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళి



**పెనుమూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:**
మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు పెనుమూరు మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైసీపీ మండల కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను చేపట్టారు. పెనుమూరులోని వైయస్ యోజన పార్టీ కార్యాలయం ఆవరణలో విగ్రహానికి గజ మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో ఓ మహోన్నతమైన వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి నవ్వులో స్వచ్ఛత, పిలుపులో ఆత్మీయతలు వుంటాయని కొనియాడారు. మాట తప్పని, మడమ తిప్పని గుణంతో వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్నారని తెలిపారు. అంతటి మహానేతనుల్పోయి ఎన్నో ఏండ్లు గడిచిపోయాయని, అయితే ఆ జ్ఞాపకాలు నేటికీ ప్రజల హదయాల్లో చెరిగిపోలేదన్నారు. ఆయన తనయుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జిల్లా వైసిపి కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, సర్పంచ్ జయచంద్ర రెడ్డి, జిల్లా వైసిపి యువజన విభాగ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ రెడ్డి, జిల్లా వైసీపీ ఆర్టిఐ విభాగ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, రాష్ట్ర వైసిపి పబ్లిసిటీ వింగ్ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి, ఉమాపతి, లక్ష్మీకాంత్, మురళి, సుధాకర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి నివాళులర్పిస్తున్న మండల వైకాపా నాయకులు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా
# చండీహోమం నిర్వహించిన కొట్టేసాయి



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:**
శ్రీకాళహస్తి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేనపార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి ఆలయంలో చండీ హోమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పవన్ కళ్యాణ్ దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కొరకు శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టేసాయి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రజల కోసం చేస్తున్న కృషిని కొనియాడారు. జనసేన పార్టీ సిద్ధాంతాలైన నీతి, నిజాయితీ, ప్రజల సంక్షేమం కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న అవిశ్రాంత కృషిని పురస్కరించుకొని, ఈ చండీహోమం ద్వారా ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధిపథంలో పయనించాలని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని, రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థిం చడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, జనసేన నాయకులు గరికపాటి చంద్రకుమార్, మహేష్, విజయ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఘాట్ వద్ద
# అంజలి ఘటించిన కాంగ్రెస్ నేతలు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:**
శ్రీకాళహస్తి దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఇడువులపాయ వద్ద గల వైయస్సార్ ఘాట్ వద్ద పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి కలిసి అంజలి ఘటించిన తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు, డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ రాజకీయాల్లో మహోన్నతమైనటువంటి స్థానంలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక నాయకుడు వైయస్సార్ అని పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ఆర్ తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతుల అపర భగీరధుడిగా,పేద విద్యార్థుల ఆశాకిరణంగా, పేద రోగుల సంజీవనిగా, నిరంతరం పేద ప్రజల కోసమే జీవించినటువంటి ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, జిల్లా బిసి అధ్యక్షులు బాలరాజు, విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు
## విజిలెన్స్ ఏఓ రామాంజనేయ రెడ్డి.యస్ ఐ రామకృష్ణ

**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:**



వరదయ్యపాలెం మండలంలోని పలు ఎరువులు దుకాణాలును తనిఖీ చేశారు. ఈ తనిఖీలో రికార్డులు సరిగాలేని రూ11,69,893 /- విలువగల పలు ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. రికార్డులు సరిగా నిర్వహించక పోయిన, పక్క రాష్ట్రాలకు ఎగుమతి చేసినా, ఏదేని కంపెనీలకు విక్రయించిన చట్టపరమైన చర్యలుకు భాద్యుల కాగలరని హెచ్చరించారు. రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని, ఎమ్ఆర్పి ధరలకే అనుమతి ఉన్న కంపెనీలు మాత్రమే క్రయవిక్రయాలు జరుపవలెనని ఆదేశించారు. అలాగే ఓ ఫార్మ్‌లో అనుమతి ఉన్నవాటినే విక్ర యాలు జరుపవలెనని తెలియజేసారు. ప్రతి దుకాణదారుడు ధరల పట్టికలో ప్రతి రోజూ వివరాలు పొందుపరచాలని తెలియజేసారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి గౌరి, విస్తరణ అధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.

# నిరుపేదల గుండె చప్పుడు డాక్టర్ వైయస్సార్ : అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:**
శ్రీకాళహస్తి పట్టణం వైయస్సార్ సర్కిల్ వద్ద శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్‌రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ ఘనంగా వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మంగళవారం డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా నియోజవర్గ సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్‌రెడ్డి సూచనలతో ఈరోజు వైయస్ రాజశేఖర్‌రెడ్డి పాలాభిషేకం పుష్పాభిషేకం, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రాజశేఖర్ రెడ్డి గురించి ఎన్ని మాట్లాడుకున్నా కూడా తక్కువే ఈ యొక్క ఆంధ్రప్రదేశ్ లో ప్రతి నిరుపేద గుండెల్లో చప్పుడుగా రాజశేఖర్ రెడ్డి ఉండేవాడు ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు అనేకం ఉన్నాయి. వాటిల్లో ఇందిరమ్మ ఇల్లు కొన్ని లక్షలలో రాజశేఖర్ రెడ్డి గారి హయంలో పేదవాళ్లకు అందజేసినారు. 108 అంబులెన్స్ ద్వారా ప్రతి యొక్క పేద వాడికి వైద్యం అందేలాగా అంబులెన్స్‌ని ఏర్పాటు చేశారు. ఆరోగ్యశ్రీ, పథకాలు ద్వారా కొన్ని వందల జబ్బులనీ ఆరోగ్యశ్రీలో చేర్చి ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యాన్ని అందించారు. అదేవిధంగా ముస్లింకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,యశ్వంత్ రెడ్డి, కొత్త పాటి శ్రీనివాసులు, షేక్ సిరాజ్ భాష, శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్, పటన్ ఫరీద్, సాధనమన్న రాయల్, మొగరాల గణేష్, షేక్ జిలాని భాష, భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు
## మానసిక వికలాంగులకు పండ్లు, స్నాక్స్,కూల్ డ్రింక్స్ పంపిణీ
## నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ, మండల పార్టీ నాయకులు



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02 :**
దివంగత మహానేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రేణిగుంటలో ఘన నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని వైయస్సార్ విగ్రహాన్ని వివిధ పుష్పాలతో శోభాయ మానంగా అలంకరించారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, డిసిసిబి మాజీ అధ్యక్షుడు సిద్ధా గుంట సుధాకర్ రెడ్డి,ఎంపీపీ హరి ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి సంధ్య, మండల పార్టీ అధ్యక్షుడు గంగారి రమేష్, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, యువజన నాయకుడు పురుషోత్తం రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, జువ్వల దయాకర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం విమానాశ్రయ రహదారిలోని అక్షయ క్షేత్రంలో మానసిక వికలాంగులకు పండ్లు స్నాక్స్ కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్సిపి ముస్లిం మైనార్టీ, ఎస్సీ,ఎస్టీ, బీసీ విభాగాల నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోలా ఆనంద్‌కు ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:**
శ్రీకాళహస్తి భారతీయ జనతా పార్టీ ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికై ఇటీవలే ప్రమాణ స్వీకారం చేసిన కోలా ఆనంద్‌ను పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీ లెదర్స్ నిర్వాహకులు శ్రీధర్‌నాయుడు ఆయన మిత్ర బృందం సోమవారం కలంకారి శాలువాతో సత్కరించి వినాయక ప్రతిమను బహూకరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ బిజెపిలో క్రమశిక్షణ కలిగిన నేతగా కోలాఆనంద్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని బిజెపిలో రాష్ట్ర కార్యదర్శి నుండి నేడు ఉపాధ్యక్షుడు స్థాయికి ఎదగడం గొప్ప విషయమని ఒక్కసారి ఓ వ్యక్తి కలిస్తే తిరిగి ఐదు సంవత్సరాలైనా సరే ఆ వ్యక్తి పేరు గుర్తు పెట్టుకునే నేత కోలా ఆనంద్ అని జ్ఞాన ప్రసూనామ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల ఆశీస్సులతో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజా సేవలు ప్రజలకు మెరుగైన సేవలు అందించి శ్రీకాళహస్తి యొక్క ఖ్యాతిని నిలబెట్టాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు ,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ యల్లంపాటి ల్లంపాటి కోటేశ్వర బాబు, విశాలాంధ్ర విలేఖరి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని
# కలిసిన మైనార్టీ నాయకుడు

**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:**



అన్నమయ్యజిల్లా పీలేరు రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీం పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినికలిశారు. మోహన్‌రెడ్డి, మాట్లాడుతూ వైసీపీ శ్రేణులకుపార్టీ అండగా ఉంటుందని కూటమి పాలకుల దురాగతాలను ఎప్పటికప్పుడు నిలదీయాలని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. అలాగే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి మంత్రి పదవి అవకాశం కల్పించాలని కోరారు.

# వైయస్సార్‌కు ఘన నివాళులు

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:**



అన్నమయ్యజిల్లా పీలేరు ప్రజల గుండె చప్పుడులో స్థిరస్థాయిగా నిలిచిన మహోన్నతుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో పథకాలను తీసుకువచ్చి పేదప్రజల అభి వృద్ధికి కృషిచేసిన ఘనత ఆయనకే దక్కు తుందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ అడుగుజాడల్లో పేద ప్రజల కోసం ఎంతో కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్ర మంలో భవనం వెంకట్రామిరెడ్డి, సుంకర చక్రధర్, ద్వారకనాథరెడ్డి, భాను, ప్రకాష్ రెడ్డి, మహిత, ఆనంద్, హరిత, వెంకటరమణా రెడ్డి, సునీల్ రెడ్డి, విపి రమేష్ రెడ్డి, ఉదయ్, షాకీర్ ఆనంద్ కాలనీ చిన్న అబిద్ మునీర్ అమర్నాథ్ రెడ్డి ,వెంకట్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఇంట్లో 34 వేల రూపాయలు పెన్షన్ అందించిన
## ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుంది



**పలమనేర్, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:**
పలమనేర్ పట్టణంలో గంటా ఊరు నందు ఒకే ఇంట్లో 34 వేల రూపాయలు పెన్షన్ అందించిన మున్సిపల్ కమిషనర్ కమిషనర్ రమణారెడ్డి కూటమి ప్రభుత్వానికి కన్నీటి కృతజ్ఞతలు తెలిపిన మహిళ పలమనేరు పట్టణం మున్సిపల్ పరిధిలో గంట ఊరులో సుజాత అనే మహిళ తన ఇద్దరు పిల్లలు పుట్టుకతోనే వికలాంగులైన జయ ప్రకాష్. ప్రవీనులతో కాపురం ఉంటుంది. ఈమె భర్త చనిపోయిన కారణంగా వీడియో పెన్షన్ 4000తో కలిపి శాశ్వత వికలాంగులైన ఇద్దరు పిల్లలకు 15,000o15,000 లబ్ధి చేకూరుతుందని గత వైసిపి ప్రభుత్వంలో ఐదు వేలు వచ్చింది కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత తమను కన్నా బిడ్డల్లాగా చూసుకుంటూ ఒకటవ తేదీ వస్తూనే 34,000 కమిషనర్ రామారావు రెడ్డి తమకు చేతిలో పెడుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి కృతజ్ఞతలు అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు.

# కీలపట్ల నిత్యాన్నదాన సత్రానికి వాటర్ ప్లాంట్ వితరణ



**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:**
పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలంలో రాష్ట్ర యువ కాపునాడు అధ్యక్షుడు మరియు చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి పూల చైతన్య మోహన్ తెలిపిన సమాచారం మేరకు. సెప్టెంబర్ 2 జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా వాటర్ ప్లాంట్‌ను వితరణ చేసామన్నారు. గంగవరం మండలం, కీలపట్ల పంచాయతీ కీలపట్ల గ్రామంలో, శ్రీమతి ఉమారెడ్డెమ్మ గార్ల నిత్య అన్నదాన సత్రం నందు త్రాగునీటి సమస్యను గ్రహించిన కీర్తి శేషులు వేణుగోపాల్ నాయుడు చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించగా పూల చైతన్య మోహన్ (జిల్లా జనసేన కార్యదర్శి ) రెండున్నర లక్షల విలువగల వాటర్ ప్లాంట్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండలం జనసేన నాయకుడు చంద్ర తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు




**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:**
దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా పలమనేరు అర్బన్ మార్కెట్ యార్డ్ లో ఉన్న వైయస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి..ఘననివాళులు అర్పించిన పలమనేరు మాజీశాసనసభ్యులు వెంకటే గౌడ, నాయకులు,కార్యకర్తలు , వైఎస్ఆర్ సీపీ కుటుంబ సభ్యులు.వెంకటే గౌడ మాట్లాడుతూ వైయస్ఆర్ మన నుంచి దూరమై నేటికి16 సంవత్సరాలు. సంక్షేమం, అభివృద్ధి, దూరదృష్టి, విలువలు, విశ్వసనీయత, ఆదర్శ రాజకీయాలు వంటి మాటలు విన్నప్పుడల్లా ఆయనే గుర్తొస్తారు. ఆయన దూరదృష్టితో తీసు కున్న అనేక నిర్ణయాలు అద్భుత ఫలితాలనిచ్చాయి. జలయజ్ఞం అందుకు ఒక మంచి ఉదాహరణ అని పేర్కొన్నారు. దీంతో వైయస్ఆర్ 'ఫీజు రీయింబర్స్ మెంట్ ''ఆరోగ్య శ్రీ'పథకాలను ప్రవేశపెట్టారు. వైయస్ఆర్ తరహాలోనే జగన్ మోహన్ రెడ్డి కూడా 'రైతు భరోసా', 'అమ్మ ఒడి', 'నాడు నేడు' వంటి పథకాలు అమలు చేశారు. ఇవి చూడటానికి సంక్షేమ పథకాలు అనిపిస్తున్నా, ఈ పథకాల వల్ల రైతు ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. వైద్యం పేదలకు అందుబాటులోకి రావాలంటే వైద్యశాలలను మెరుగు పరచడంతో పాటు, డాక్టర్ల నియామకం అత్యంత కీలకం అని గుర్తించారు. ప్రతి జిల్లాకూ ఒక మెడికల్ కళాశాల, దానికి అనుబంధంగా హాస్పిటల్ ఏర్పాటు జరిగితే డాక్టర్ల కొరత తీరి ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించవచ్చని భావించారు. ఆ దిశగానే నాడు వైయస్ఆర్, నేడు జగన్ అడుగులు వేశారని తెలిపారు.

## తిరుపతి జిల్లాలో కలపాలంటూ తుడా చైర్మన్‌కు వినతి



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:** వెదురుకుప్పం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలంటూ వెదురుకుప్పం మండలానికి చెందిన పలువురు కూటమి నాయకులు తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. తిరుపతి జిల్లాకు 15 కిలో మీటర్లు సమీపంలో ఉన్న వెదురుకుప్పం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలిపే విధంగా ముఖ్యమంత్రితో చర్చించాలని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని తుడా చైర్మన్ హామీ ఇచ్చారు.

## ఘనంగా ఉపముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వెదురు కుప్పం మండలం దేవరగుడిపల్లి గ్రామంలో రాష్ట్ర డిప్యూటీ సీ.ఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేక్‌కట్ చేసి, ప్రాథమిక అంగన్వాడి పాఠశాలలో విద్యార్థులకు ఉపకరణాలు విరాళంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్, బిజెపి మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు పురుషోత్తం, గ్రామ కమిటీ కార్యదర్శి క్రాంతి కుమార్ రెడ్డి, తెలుగుదేశం యువ నాయకుడు రాజాజీ, బూత్ కన్వీనర్ బొగ్గుల పవన్ కుమార్ యాదవ్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి శేషాద్రి, జనసేన నాయకుడు అజయ్, లేకిని, వార్డ్ మెంబర్ భాస్కర్, భాను పాల్గొన్నారు.


## నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం





**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్02:** కుప్పం నియోజకవర్గం రాష్ట్రంలోని చౌక దుకాణాలద్వారా పారదర్శకంగా నిత్యవసర సరుకులు పొందడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్మార్ట్ రేషన్ కార్డులను అందు బాటులకు తీసుకొనివచ్చారు ఈ స్మార్ట్ రేషన్ కార్డులను మంగళవారం మండలంలోని రాళ్ళ బూదుగూరు గ్రామం నందు టిడిపి పార్టీ నాయకులు యూనిట్ ఇంచార్జ్ ఆర్ఎస్ మనీ కుప్పం రెస్కో డైరెక్టర్ ఎస్ బసవరాజు స్థానిక తెలుగుదేశం నాయకులు జయరాజు బీఎం కుమార్ ఎంఆర్ నారాయణ రామప్ప బిఎస్ఎన్ఎల్ మురళి జి గోపీనాథ్ రమేష్ అశోక్ ఆర్ఎన్ ఆనంద్ వెంకట్రామిరెడ్డి తదితరులు లబ్ధిదారులకు అందించారు సందర్భంగా యూనిట్ ఇన్చార్జ్ ఆర్ఎస్ మనీ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకులు అందించాలని ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు స్మార్ట్ రేషన్ కార్డులో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ తో రేషన్ కార్డుదారుల వివరాలు రేషన్ ఎప్పుడు ఎక్కడ తీసుకున్నారో అని వివరాలు స్పష్టంగా తెలుస్తాయని చెప్పుకొచ్చారు ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశమును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుక రక్తదాన శిబిరం



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:** డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఉదయం గంగాధర నెల్లూరు నియోజవర్గం వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లంలో ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు. కేక్ కట్ చేసి జనసైనికులు రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్చార్జి డాక్టర్.పొన్నా. యుగంధర్, వెదురుకుప్పం టిడిపి ఇంచార్జి మోహన్ మురళి జనసైనికులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వండి

### ఎంపీడీవో: కుమార్



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 02:** కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలోని కొలమడుగు పంచాయతీ చిల్లుమానుపల్లి గ్రామంలోమంగళవారం ఉపాధి హామీ పనులను ఎంపీడీవో తనిఖీ చేసి మస్టర్‌లోని హాజరు పట్టికను పరిశీలించారు అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ నీటి సంరక్ష పనులకు ఎక్కువ ప్రాధాన్యత చేపట్టినట్టు తెలిపారు తద్వారా వర్షాకాలంలో నీరు వృధా కాకుండా నీటి కుంటల ద్వారా పశువుల కుంటల ద్వారా పూడిక తీయుట పనుల ద్వారా నీరుని సంరక్షించి భూగర్భ జలాలను పెంపొందించుటకు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన పూల తోటలను పరిశీలించారుఅక్కడ రైతులు ప్రస్తుతం గులాబీ పూలకు ధరలు తక్కువగా ఉన్నట్లు ఎంపీడీవో దృష్టికి తీసుకుని వచ్చారు. దీనికి స్పందించి ఉపాధి హామీ ద్వారా నిర్వహణ ఖర్చులకు 2లక్షలు రూపాయలు చెల్లిస్తున్నట్లు చెప్పారు. దీన్ని సక్రమంగా ఉపయోగించుకొని ఎక్కువ ఉత్పత్తిని దీర్ఘకాల లబ్ధి పొందాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ సహాయకులు వెంకటపతి రైతులు ఉపాధి హామీ కూలీలు పాల్గొ న్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:** అన్నమయ్య జిల్లా పీలేరు ఉమ్మడి చిత్తూరుజిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కలప రవి ఆధ్వర్యంలో పీలేరు ప్రభుత్వ హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం, కేక్ కటింగ్ చేసి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బెజవాడ దినేష్ నియోజకవర్గ ఇన్చార్జి అధ్యక్షుడు మోహన్ కృష్ణ ఉపాధ్యక్షుడు గురు మోహన్ ప్రధాన కార్యదర్శి ధన శేఖర్, కార్యదర్శి రాజేష్, పట్టణ అధ్యక్షుడు నరేష్, ఏఎంసి డైరెక్టర్ కిషోర్ నాయుడు, జనసేన పార్టీ నాయకులు సుధాకర్, మణి, ధనంజయ, సుబ్రహ్మణ్యం, సుబ్బరాజు, నాగరాజా, చందు, మధు, వెంకటరమణ, మునిరాజా, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

### 10 మందికి జరిమానాలు విధించిన

### డ్రంక్ అండ్ డ్రైవ్ పై సిఐ ప్రసాద్ హెచ్చరికలు జారీ



**గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్ , సెప్టెంబర్ 02 :** పలమనేరు నియోజకవర్గం గంగవరం మండల పోలీస్ స్టేషన్ సిఐ ప్రసాద్ మంగళవారం సాయంత్రం తెలిపిన సమాచారం మేరకు. ఎస్పీ మణికంఠ చందోలు డిఎస్పీ దేగల ప్రభాకర్ ఆదేశాల మేరకు, వాహనదారులకు అవగాహన కల్పిస్తూ సరైన ధ్రువపత్రాలు, హెల్మెట్లు లేకుండా బళ్లనునడుపుతున్న పదిమందికి 185 రూపాయలు చొప్పున జరిమానాలు విధించడం జరిగిందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే మీ ప్రాణాలు పోయేది కాకుండా మీ ఇళ్లలోని వారు రోడ్డు పైకి వస్తారు కాబట్టి వాహనాలు నడిపేవారు ట్రాఫిక్ రూల్స్‌ను తప్పక పాటించాలని తెలిపారు.

## స్త్రీ శక్తి విజయోత్సవ సభకు స్థల పరిశీలన



**చౌడేపల్లి,చిత్తూరు ఏక్స ప్రెస్, సెప్టెంబర్ 02** శక్తి క్షేత్రం బోయకొండ వద్ద ఈనెల మూడున తలపెట్టిన స్త్రీ శక్తి విజయోత్సవ సభకు స్థలాన్ని పరిశీలించారు పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి నాయకులు శ్రీధర్ రాజు బోయకొండ సుబ్బు రెడ్డి సోము తదితరులు స్థలాన్ని పరిశీలించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మహిళామణులు వస్తున్నందున పలు ఏర్పాట్లను పరిశీలించారు. వీరితోపాటు పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్ ఎస్సై నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:** నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని పలువురు వైకాపా నాయకులు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక రాజశేఖర్ రెడ్డి, విగ్రహం వద్ద వైకాపా ఆధ్వర్యంలో ఘన నివాళి జరిగింది, ఈ సందర్భంగా రాష్ట్ర వైకాపా ఉపాధ్యక్షుడు దామోదర్ రాజు మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణరెడ్డిలు ప్రసంగిస్తూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి పాలనలో ప్రజలు స్వర్ణయుగాన్ని చూశారన్నారు. ఈనాటి 108 చిన్నారులకు గుండె ఆపరేషన్లు వంటివి ఆయన పాలనలోని జరిగాయని ఇప్పటికీ జరుగుతున్నాయని వివరించారు. అనంతరం రాష్ట్రంలో ఆయన చేపట్టిన ప్రచారంజక పాలనపై ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దృశ్యకళల అకాడమీ మాజీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు రాష్ట్ర వైకాపా విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ మండల మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్ సుధాకర్ రెడ్డి నాయకులు రవిచంద్ర రెడ్డి షంషీర్ నున్న భాస్కర అనుప్రియ హరీష్ రాయల్ పవన్ రాయల్ ఓబుల్ రెడ్డి కృష్ణప్ప అల్తాఫ్ భాషా సుబ్రహ్మణ్యం రాజు, హరినాథ్ , భాగ్యలత అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

WANTED

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:** మండల కేంద్రమైన చౌడేపల్లిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు అదే విధంగా పవన్ కళ్యాణ్ అభిమానులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాన్నే స్థానిక ఆరోగ్యం కేంద్రం నందు రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బస్టాండులో కేక్ ను కట్ చేసి పేదలకు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పుంగనూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి పుంగనూరు సింగిల్ విండో అధ్యక్షుడు పగడాల రమణ నియోజకవర్గ నాయకుడు కోలా సోమశేఖర్‌లు ప్రసంగిస్తూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్ అనేక సేవలు అందిస్తున్నారు. అన్నారు ఇలాంటి వ్యక్తి రాబోయే కాలంలో దేశ రక్షకుడుగా ఉంటాడని ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు, అనంతరం పవన్ కళ్యాణ్ సమాజ సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మరియు కూటమి నాయకులు పురుషోత్తం సింగిల్ విండో అధ్యక్షుడు హరి రాయల్ లీలా కుమార్ నాయక్ గణ శ్యామ్ భూదేవి హెూటల్ యజమాని మురళి సాయికిరణ్ రాఖీ నగేష్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల గుండె చప్పుడులో స్థిర స్థాయిగా నిలిచిన మహోన్నతుడు డాక్టర్

### వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇంచార్జ్ కృపా లక్ష్మి

### వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన కృపా లక్ష్మి, వైసిపి శ్రేణులు





**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:** పేద.ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఉపముఖ్య మంత్రి నారాయణ స్వామి కుమార్తె జీడి నెల్లూరు నియోజకవర్గ వైసీపీ ఇన్ కృపా లక్ష్మి అన్నారు. మంగళవారం ఎస్ఆర్ పురం మండలం కేంద్రం కొత్తపల్లిలో వైయస్సార్ వర్ధంతి వేడుకలు ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృపా లక్ష్మిపాల్గొని వైయస్సార్ విగ్రహాల కు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో పథకాలను తీసుకువచ్చి పేద ప్రజల అభివృద్ధికి కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ అడుగుజాడల్లో పేద ప్రజల కోసం ఎంతో కృషి చేస్తారని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మనీ, ఉమ్మడి చిత్తూరుజిల్లా అధ్యక్షులు గురువారెడ్డి, రాష్ట్రఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శికాలప్ప, ఎంపీపీ సరిత జనార్ధన్, జిల్లా క్రియాశీలక కార్యదర్శి విజయ్ బాబు, కుప్పయ్య, నియోజకవర్గ కల్చర్ యాక్టివిటీ వింగ్ అధ్యక్షులు నాగమణి, సాఫ్ట్వేర్ రవి నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు రిషి కుమార్,రాష్ట్ర మేధావుల విభాగ కార్యదర్శి రాజన్ జగదీష్,ఉడమలకుర్తి సర్పంచ్ చిట్టి మహేష్, ఏంపురం సర్పంచ్ అమృత రాజ్‌పిల్లి గుండ్లపల్లి మాధవయ్య, మాజీ సర్పంచ్ బాబు, ఆనందయ్య, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్

### జీడీ నెల్లూరు జనసేన ఇంచార్జ్ డాక్టర్ పొన్న యుగంధర్



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 02:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఎస్ఆర్ పురం మండలం కేంద్రంలో జనసేనపార్టీ కార్యాలయం ఆవరణంలో ఘనంగా పుట్టి నరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ జీడీ నెల్లూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డాక్టర్ పొన్న యుగంధర్ పాల్గొన్నారు. భారీ కేక్‌ను కట్ చేసి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మహిళలకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి అధ్యక్షులు రాజేంద్రన్, టిడిపి మండల అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు భాస్కర్ నాయుడు, పుల్లూరు సర్పంచ్ భవ్య పవన్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిరంజీవి, బిజెపి మండల అధ్యక్షులు జ్యోతి రెడ్డి, ఉపాధ్యక్షులు చార్లెస్, మండల ప్రధాన కార్యదర్శి బాలరాజు కార్యదర్శి భరత్, సాయి, నాయకులు ప్రకాష్ సురేష్ సోమశేఖర్ గుణశేఖర్ జాఫర్ సుమన్ వీర మహిళ సుబ్బలక్ష్మి, దేవా సుమన్ జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143